విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 04, జూలై 2023

అన్యాక్రాంతమైన భూమిని పరిరక్షించండి

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని యల్ల నూరు రోడ్డు సమీపంలో ఉన్న తిక్క రామయ్య స్వామి మతం భూమి అన్యాక్రాంతమైనది. ఈ భూమిని ఎండోమెంట్ శాఖ అధికారులు స్వాధీన పరచుకొని తిక్క రామయ్య స్వామి మతానికి ఆదాయాన్ని సమకూర్చే విధంగా కళ్యాణ మండపం నిర్మించాలని ఎమ్మార్పీస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు ఆధ్వర్యం లో ఈనెల ఆరవ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు చేపడతామని ఎండో మెంట్ అధికారులకు పత్రికా ముఖంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిక్క రామయ్య స్వామి మతం సంబంధించి దాదాపు కోట్లు విలువ చేసే భూమి దాదాపు రెండు ఎకరాల 82 సెంట్లు అన్యా క్రాంతమైనది. 2017 సంవత్సరం నుండి ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో అధికారులకు వింత పత్రాలు, ఉద్యమాలు, రిలే నిరాహార దీక్షలు కూడా చేపట్టాము. అయినప్పటికీ అధికారులు స్పందించడం లేదు. ప్రస్తుతం ఈనెల ఆరవ తేదీన రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నాము. తిక్క రామయ్య స్వామి మతం అన్యాక్రాంత మైన భూములు తిరిగి తిక్క రామయ్యా స్వామి మతానికి చెందే అంతవరకు రిలే నిరాహార దీక్షలు విరమింపబోమని అధికారులను హెచ్చరించారు. ఎమ్మార్పీస్ నాయకులు చంద్రశేఖర్, ధనుంజయ, రామకృష్ణ, గిత్త రాజు, జనార్ధన్ పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వకపోతే సీఎం పర్యటనను అడ్డుకుంటాం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కుందుర్పి బ్రాంచి కెనాల్ తవ్వడానికి భూములు ఇచ్చిన రైతులకు వెంటనే పరిహారాన్ని అందించాలని, లేని పక్షంలో సీఎం జగన్ కళ్యాణదుర్గం పర్యటనను అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంత రాయ చౌదరి, యువనాయకుడు ఉన్నం మారుతి చౌదరి హెచ్చరించారు. మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని రైతు దినోత్సవంగా జరుపుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు నీళ్లు అందించే బృహత్తర కార్యక్రమానికి భూములు ఇచ్చిన రైతన్నలకు తక్షణమే డబ్బులు చెల్లించి రైతులపై నీకున్న మమకారాన్ని చాటుకోవాలని పేర్కొన్నారు. రెండేళ్ల కిందట రాయదుర్గం వచ్చినప్పుడు రైతులకు 60 రోజుల్లో పరిహారం ఇస్తామని నమ్మబలికిన జగన్మోహన్ రెడ్డి మాట తప్పాడన్నారు. కుందుర్పి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులు మాజీ సర్పంచ్ తిప్పే స్వామి, మాజీ కోఆప్షన్ మెంబర్ తాహిర్, సజ్జల శ్రీనివాసులు, మాజీ స్టోర్ డీలర్ రాధాకృష్ణ, ఎస్.బి నరసింహులు అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి రామ్మూర్తి నాయుడు, తెలుగు యువత మండల కన్వీనర్ సత్యనారాయణ, తెలుగు యూత్ లీడర్స్ మల్లికార్జున తలారి వెంకటేష్ సజ్జల శేషాద్రి, పి శ్రీనివాసులు తదితర టీడిపి నాయకులు కార్యకర్తలు మరియు పలు రైతులు పాల్గొన్నారు.

కాలుష్యం వెదజల్లితే....చెట్లు పెంచాను

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కాలుష్యాన్ని సృష్టిస్తుంటే తాను లక్షలాది మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడానని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా తన హయాంలో పెంచిన చెట్లపై సోమవారం ఆయన 12 వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. బొమ్మనహాల్ మండలం నేమకల్లు కేంద్రంగా దశాబ్ద కాలంగా ఎమ్మెల్యే కాపు వనరుల దోపిడీకి ఒడిగడుతున్నాడన్నారు. అక్కడ అతని క్వారీ, క్రషర్ల ద్వారా కాలుష్యానికి కారకుడవుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాడన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్కడ వేలాది చెట్లు నాటితే అవి పెరిగి పెద్దవై ప్రస్తుతం వనాలుగా దర్శనమిస్తున్నాయన్నారు. అత్యల్ప వర్షపాతం నమోదవుతున్న రాయదుర్గంలో లక్షలాది మొక్కలను నాటించి, వాటిని వృక్షాలుగా ఎదగడానికి తోడ్పాటు కలిగించామన్నారు. రాయదుర్గం - హరితస్వర్గం పేరుతో మొక్కలు నాటే బృహత్తర యజ్ఞానికి అప్పట్లో శ్రీకారం చుట్టామన్నారు. ఉరువాడ చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించామన్నారు.మొక్కల పెంపకంపై తాను తీసుకున్న శ్రద్ధ, నేడు ఏపుగా ఎదిగిన చెట్ల రూపంలో కనిపిస్తోందన్నారు. మొక్కల పెంపకాన్ని మాటలకే పరిమితం చేయకుండా ఆచరించి చూపాననిఆయనస్పష్టం చేశారు.

మండలానికి 4.74కోట్లు పరిహారం

విశాలాంధ్ర- బెలుగుప్ప : మండలంలో 2022 ఖరీఫ్‌కు సంబంధించి వాతావరణ బీమా,ఫసల్ బీమా 4.74 కోట్లు పరిహా రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో టమాటో, వేరుశనగ, బత్తాయి పంటలకు వాతావరణ బీమా వర్తించగా, దిగుబడి ఆధారంగా పత్తి పంటకు బీమా వర్తించింది. మొత్తం బీమా కింద టమాటోకు 1537 మంది రైతులకు రూ.39,49,358 భీమా రాగా, వేరుశనగ పంటలకు 2323 మంది రైతులకు గాను 2 కోట్ల 54 లక్షల 73,179 రూపాయలు బీమా వర్తించింది. బత్తాయి పంటకు 411 మంది రైతులకు 1,80,04,100 రూపాయలు భీమా మంజూరైనట్లు అలాగే దిగుబడి ఆధారంగా పత్తి పంటకు 1718 ఎకరాలకు రూ.14, 93,509 అయినట్లు మండలం మొత్తం 4271 రైతులకు గాను 4, 74, 26, 637 రూపాయలు బీమా మంజూరైనట్లు ఏవో పృథ్వి సాగర్ తెలిపారు. ప్రస్తుతానికి ఈ సీజన్ కి కూడా వేరుశనగ బత్తాయి, టమాటో, దానిమ్మ, ద్రాక్ష ఈ పంటలకు వాతావరణ బీమా దిగుబడి ఆధారంగా కంది, మొక్కజొన్న,జొన్న,పత్తి భీమ వర్తింపు ఉంటాయని, ఈ సంవత్సరం పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని ఏవో తెలిపారు. ఎకరానికి పంటలు వారీగా వేరుసెనుకు 3045రూపాయలు,బత్తాయి 10000రూపాయలు, పత్తి 889రూ, టమాటో 865 రూపాయలు,బీమా వర్తించినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-కూడేరు : నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. సోమవారం కూడేరు మండలం అరవకూరు గ్రామంలో నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. గతంలో తాము ఎదుర్కొన్న సమస్యలను, ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మేలును వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో తాము పొందిన లబ్ధి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీల దేవా సుబ్బమ్మ, సింగిల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, వైస్సార్సీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

విశాలాంధ్ర - శెట్టూరు : గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో వెలుగు చూసింది. మృతుడు పదసాలి లింగమయ్య(38)బంధువులు తెలిపిన వివరాల మేరకు ఉదయం ఇంటి ముందర కూర్చున్న మాట్లాడుతుండగా ఉన్నట్టుండి కిందికి పడిపోవడంతో కుటుంబ సభ్యులు చూసే లోపల మర ణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతునికి భార్య శివ లింగ మ్మ, కుమారుడు ఉన్నారు. ఇంటికి పెద్దదిగా ఉంటూ రోజు కూ లి పనులకు కి వెళ్లి కుటుంబాన్ని పోషించేవాడు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ప్రభుత్వం ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని చుట్టుపక్కల ప్రజలు తెలిపారు.

రైతు కంటనీరు పెడితే ఆ ప్రభుత్వానికి పుట్టగతులుండవ్

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : రైతు కంటనీరు పెడితే ఆ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వా నికి పుట్టగతులుండవని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విమర్శించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది అధిక వర్షాలతో జిల్లాలో జరిగిన పంట నష్టాలకు సరైన భీమా వర్తింప జేయడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు.ఖరీఫ్ సీజన్లో సుమారు 50లక్షల మంది రైతులు పంటలు నష్టపోతే కేవలం 10లక్షల మందికి మాత్రమే పంట భీమా మంజూరు చేశారని దుయ్యబట్టారు. అధిక వర్షాలతో సర్వం కోల్పయిన రైతుకు సరైన పరిహారం అందించ కుండా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఏకరువు పెట్టారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి సాగు చేసిన వేరుశనగ,కంది తదితర పంటలకు అతి తక్కువ భీమా వర్తింపజేశారని దానిమ్మ పంటను ఆ జాబితాలోనే లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో పేరుకు మాత్రమే రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని వాటిలో పంట నష్టపోయిన రైతుల జాబితా ఎక్కడా కనబడలేదని ఎద్దేవా చేశారు. దీంతో పంట నష్టపోయిన రైతుల పరిస్థితి దీనావస్థలో ఉందని నష్ట పోయిన రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తూర్పారబట్టారు. ఏ చిన్న వర్షం కురిసినా ఏదో ఒక పంట పెట్టుకుందామని అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. అటు పాలకులు, ఇటు ప్రభుత్వ యంత్రాంగం ఏ ఒక్కరూ జిల్లాలోని రైతన్నల గోడు పట్టించకువడం లేదని దీంతో అన్నదాతల కుటుంబాలకు సీఎం జగన్ తీరని ద్రోహం చేసినట్లేనని విరుచుకు పడ్డారు. కడుపు మండిన రైతు కన్నెర్ర చేస్తే ఏ ప్రభుత్వమైనా దిగిరాక తప్పదని గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం గుర్తుకు తెచ్చుకోవాలని స్పష్టం చేశారు. సంవత్సరం పాటు రైతులు జరిపిన ఉద్యమంతో ప్రధాన మంత్రి దిగివచ్చి నల్ల చట్టాలను రద్దు చేశాడని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి జిల్లా రైతులు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని దుమ్మెత్తి పోశారు. ఆహార, వాణిజ్య ఉద్యాన పంటలు కోల్పోయిన రైతులను కాపాడు కునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కనిపించడం లేదని సీఎం జగన్ కు రోజులు దగ్గర పడ్డాయని నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట పోయిన రైతులను ఆదుకొని వలసలు ఆపాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మిలిటెంట్ ఉద్యమాలకు వెనుకాడబోమని జాఫర్ హెచ్చరించారు.

ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : తెలంగాణా ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు 10 వేలు సాగుసాయం అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవింద డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని డోనుముక్కల కసాపురం దోసలోడికి గ్రామాలలోని సచివాలయం అధికారులకు రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని రైతు సంఘం నియోజవర్గం కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన వహించారు ముఖ్య అతిథులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ ,సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి గోవిందు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రూపాయల రుణభారంతో ఉందన్నారు.దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉన్నదన్నారు. వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులే అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు ఆశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. కనీస మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణా ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు 10 వేల రూపాయలు సాగు సాయం అందించాలన్నారు.2 ఎకరాల వరకు సాగుచేస్తున్న ప్రతి రైతుకు రూ? 20 వేల వరకు పెట్టుబడి సాయం ఇవ్వాలన్నారు.రెండు ఎకరాలకు పైబడిన వారందరికి ప్రతి ఎకరాకు రూ 10 వేలచొప్పున సాయం అందించాలన్నారు. డా.స్వామినాధన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం (సి2 ప్లస్ 50) అమలు చేయాలని అన్నారు.రైతు, కౌలు రైతుల అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని అన్నారు.కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలని తెలిపారు. పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఉపకరణాలను 90 శాతం సబ్సిడీతో అందించాలని అన్నారు.50 సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతి నెల 50 వేల రూపాయలు ఫింఛన్ అందించాలని అన్నారు.వ్యవసాయ విద్యత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపసంహరించుకొని ఉచిత విద్యుత్ను కొనసాగించాలని తెలిపారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అన్నారు. భూయజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాయదుర్గం పట్టణం గుమ్మగట్ట, కనేకల్లు మండలాల వారీగా గ్రామ సచివాలయం నందు వినతి పత్రాలు సమర్పించారు. గుమ్మగట్ట సీపీఐ కార్యదర్శి తిప్పేస్వామి, కొత్రెష్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వ తరహాలో ప్రతిరైతుకు ఎకరాకు పది వేలు రూపాయలు సాగు సాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రూపాయల రుణభారంతో ఉన్నారు. దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉన్న వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు ఆశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. కనీస మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేని దుస్థితి ఏర్పడిందన్నారు. సీపీఐ కార్యదర్శి తిప్పేస్వామి, సహాయ కార్యదర్శి హనుమంతు ,దేవరాజు ,అంజనేయులు, ధనుంజయ, మారెన్న ,రాజన్న.మండల సిపిఐ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఏపీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల దగ్గర రైతాంగ సమస్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపుల భాగంగా ఆత్మకూరు మండలంలోని సచివాలయం నుండి 1ఆత్మకూరు, 1, 2,ఆత్మకూరు, 2,,,3 ముట్టాల ,4, పి యాలేరు, 5,,పంపునూరు,6, తలపూరు 7, మదిగుబ్బ, 8, బి యాలేరు9 సనప, 10, వేపచెర్ల, ,సచివాలయందు వినతి పత్రాలు ఇస్తూ ఈ సందర్భంగ, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సనప నీళ్లపాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల 45 వేల రూపాయలు రుణభారంతో ఉన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బందారు శివ, రైతు సంఘం మండల బి. రామాంజనేయులు, రైతులు ముత్యాలు, ఓబులేసు, గోపాల్ నాయక్, వినోద్ కుమార్, ,రైతులు తదితరులు పాల్గొనడంమైనది.

కూడేరు : రైతులను తెలంగాణ తరహాలోఅన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని దశలవారి ఉద్యమంలో భాగంగా సోమవారం కూడేరు మండలములోని రైతు సంఘం ఆధ్వర్యంలో అన్ని సచివాలయంలోను వినతి పత్రాలు అందజేశారు. సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రైతులు అప్పుల బారిన పడుతూ వ్యవసాయం సంక్షోభంలో బారిన పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో పెట్టుబడి సహాయంగా ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు ఆంధ్రప్రదేశ్ లోని రైతులకు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతుకు సాగు చేయడానికి విపరీతంగా ధరలు పెరగడంతో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంటలు పెట్టడానికి ముందుకు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెట్టుబడి పెట్టాలన్న అనేక మంది రైతుల దగ్గర డబ్బులేక వ్యవసాయాన్ని వదులుకొని పక్క రాష్ట్రాల్లోని కూలీగా వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతు సంఘం నాయకులు రమణ, నారాయణమ్మ, మల రాయుడు, కాసిం పీరా,రాజేంద్ర పాల్గొన్నారు.

యాడికి : పెద్దవడుగూరు మండలంలోని పత్తి పంటలు నష్టపోయిన రైతులకు పంటల బీమా ప్రకటించాలని సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ముందుగా శివాలయం నుండి సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకట రాముడు యాదవ్, సిపిఐ నాయకులతో కలిసి అదేవిధంగా తెలుగుదేశం మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, టిడిపి నాయకులతో కలిసి ర్యాలీగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

రాప్తాడు : గత ఖరీఫ్ సీజనులో మండలంలో రైతులు సాగు చేసిన పంటలకు నష్ట పరిహారం పంపిణీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఆర్. రవీంద్ర డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ లక్ష్మీనరసింహ, ఏఓ వెంకటేశ్వరప్రసాద్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఆర్. రవీంద్ర మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా నష్టపోయాయని, ప్రధానంగా వేరుశెనగ, కంది, పండ్ల తోటలు, ద్రాక్ష, అరటి,దానిమ్మతదితర పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. నష్టపోయిన పంటలకు బీమా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇటీవల విడుదల చేసిన పరిహారం మొత్తంలో కేవలం చీనీకి, టమోటా, పత్తి పంటలకు మాత్రమే బీమా ప్రకటించి...మిగిలిన పంటలకు ఏమాత్రం కూడా బీమా ప్రకటించకపోవడం దారుణమన్నారు.సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం.చలపతి, కాటమయ్య, నారాయణస్వామి, చౌడప్ప, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూఏ : ప్రకృతి విపత్తులు, నాసిరకపు విత్తనాలు, ఆకాశాన్ని తాకిన ఎరువులు ధరలు, పెట్టిన పెట్టుబడి రాక కన్నీరు పెడుతూ నష్టపోయిన ప్రతి అన్నదాతకు డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పరిహారం ఇవ్వాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ గౌతమి కి జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సి. మల్లికార్జున వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వాలు ఖచ్చితంగా రైతుల ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యంగా ఉంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు నష్ట నివేదికలు నష్ట నివేదికలు తెప్పించుకొని ఖచ్చితంగా జిల్లాకి 680 కోట్లు పంటలు ప్రకటించాలని నష్టపోయిన ప్రతి ఒక్క ఎకరాకు 30 వేలనష్టపరిహరము ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు పి.రామక్రిష్ణ, రైతుసంఘము జిల్లాకౌన్సిల్ మెంబర్ మనోహర పాల్గొన్నారు.

రాప్తాడు : తెలంగాణ ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు సాగుసాయం మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఏపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం అనంతపురం రూరల్ మండలంలోని కందుకూరు, రాచానపల్లి, పూలకుంట, చియ్యేడు, ఇటుకలపల్లి, అక్కంపల్లి, సోమలదొడ్డి, కక్కలపల్లి కాలనీ, ఆకుతోటపల్లి, నరసనాయునికుంట గ్రామ సచివాలయాలలో సీపీఐ రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి వినతిపత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా మల్లికార్జున గారు హాజరయ్యి ఎంపీడీఓ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పి. వన్నారెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, నియోజక వర్గ సహాయ కార్యదర్శి సాకే నాగరాజు, అనంతపురం మండల కార్యదర్శి మేకల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద, ఏఐవైఫ్ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ ఉమామహేష్, రైతు సంఘం నాయకులు నగేష్, ఓబులేసు, అజయ్ కుమార్, అక్కులప్ప, పుల్లారెడ్డి, రెడ్డప్ప, మస్తాన్, నాగభూషణ, శంకర్, వెంకటరాముడు, నరసింహులు, గోవిందునాయక్, పాండు, విజయ్, కురుగుంట వెంకట్రాముడు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర - జెఎన్‌టీయుఏ : ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, నగర కార్యదర్శి మోహన్ కృష్ణ పేర్కొన్నారు. జులై 6న అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టినందుకు నిరసనగా రెండవ రోడ్డు స్టడీ పార్కులోని నిరుద్యోగులతో ధర్నాను చేయనున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిరుద్యోగులతో కరపత్రాలను విడుదల చేశారు. ఏడాదికి లక్ష డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 విడుదల చేస్తామని చెబుతూ కాలయాపన చేస్తూ ఉన్నారు.ఎస్సై, కానిస్టేబుల్ అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ టెస్ట్ వెంటనే నిర్వహించి పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 10000 ఇవ్వడంతో పాటు పోటీ పరీక్షలకు విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందించాలని అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి రాము, రాప్తాడు కార్యదర్శి ధనంజయ, నగర అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, లిఖిల్ ,నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్ : ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని

కోరుతూ ఈ నెల 6వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి యోగేంద్ర విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో నిరుద్యోగ యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆర్.బి.కె కేంద్రాల్లో ఖాళీగా ఉన్న యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పోస్టులు(ఏహెచ్ఏ) భర్తీ చేయాలని, గ్రూప్ 1,2, పోస్టులు భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 50 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుని ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నారు. ఎస్సై, కానిస్టేబుల్ రిలీఫ్ పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని, అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ, మెటీరియల్ అందించాలనీ, ఉద్యోగాలు ఇవ్వలేని పక్షంలో ప్రతి నిరుద్యోగి కి నిరుద్యోగ భృతి నెలకు 10వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్‌నాయకులు పాల్గొన్నారు.

పట్టణ సీఐ ఆత్మహత్య

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహి స్తున్న సీఐ ఆనందరావు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు చెప్పిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి పోలీసు సిబ్బందితో మాట మాట కలుపుతూ అర్ధరాత్రి వరకు డ్యూటీలో కొనసాగిన ఆయన ఇంటికి వెళ్లి ఆత్మ హత్య ఉన్నాడన్నారు. విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చెరుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి భౌతిక గాయాన్ని తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న ఎస్పి శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని సిఐ ఆనంద రావు భౌతిగాయాన్ని పరిశీలించి కుటుంబీకుల ఓదార్చి ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబీకులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఐ ఆనందరావు ఆత్మహత్య కుటుంబ కలహాలతోనే జరిగిందని ఎలాంటి విధి నిర్వహణలో ఒత్తిడి ఏమీ లేదని చెప్పారు. కుటుంబీకులతో తాను మాట్లాడానని రాత్రి భార్యాభర్తలు గొడవపడ్డారన్నారు. దీంతో సిఐ ఆనంద రావు మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు చెప్పార న్నారు డి.ఎస్.పి గంగయ్య, రూరల్ సిఐ లక్ష్మీకాంతరెడ్డి ఎస్సైలు ధరణి బాబు, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

రైతులకు పంటల భీమా మంజూరు

విశాలాంధ్ర - శింగనమల : మండల వ్యాప్తంగా 2022 సంవత్సరానికి సంబంధించి 3036 మంది రైతులకు 6717 ఎకరాలకుపంటల భీమా5,33,17,004 రూపాయలు రేయ్ రైతులకు మంజూరైనట్లు వ్యవసాయా ధికారి అన్వేష్ కుమార్ తెలిపారు. బత్తాయి, టమాటా, పత్తి,పంటలకు ప్రభుత్వం భీమా మంజూరు చేసిందన్నారు. ఈ నెల నాలుగో తేదీ వరకు సోషల్ ఆడిట్ నిమిత్తం ఆర్బీ కేలలో జాబితాను ప్రదర్శించామన్నారు.సామాజిక తనిఖీలో రైతుల నుంచిఅభ్యంతరాలు, ఫిర్యాదులు, స్వీకరించి నాల్గవ తేదీ ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు.

ఆపన్నహస్తంకోసంఎదురుచూస్తున్న ఓ భాగ్యరాలు

విశాలాంధ్ర - శింగనమల : మండలం కేంద్రంలోని బస్టాండ్ సమీపాన మంగళ కాలనీలో మంగళ శకుంతల(38), కూతురు తనూజ(18) పాత రేకుల షెడ్డులోనివాసం ఉంటున్నారు. కూతురు పుట్టినప్పటి నుండి శకుంతలకు రెండు కాళ్లు స్వచ్ఛపడి నడవలేని స్థితిలో దూకుతూ ఉంటుంది. కొంతకాలానికి భర్త కృష్ణమూర్తి అనారోగ్యంతో మరణించాడు. ఉన్న పాతమిద్ది కూడా పడిపోయి నందున అదే స్థలంలో పాత రేకులతో షెడ్డు ని నిర్మించుకుని కాపురం ఉంటున్నారు. వర్షం వస్తే బాత్రూంలో తల దాచుకుంటు న్నామని, ప్రభుత్వం అందించే పింఛన్తో బతుకుతున్నామని,రేకుల షెడ్డు వేసుకుందామంటే ఆర్థిక స్తోమత లేక కొద్దిపాటి వర్షం పడతానే నీళ్లన్నీ లోపలికి వస్తున్నాయని తల్లీ కూతుర్లు ఆవేదన చెందుతున్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తల్లి కూతుర్లకు తల దాచుకోవడానికి ఆర్థికంగా సహాయం అందించి ఆదుకుంటారని కోరుతున్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 04, జూలై 2023

తాహసిల్దారు పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-లేపాక్షి: 2013 నుండి ప్రభుత్వ భూమిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనాధారం చేసుకుంటున్నారని వెంటనే వారికి ఆ స్థలంలో ఇంటి పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయాలని లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం పెనుగొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిపాలన అధికారితో సిపిఐ నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన డి పట్టాన్ని కొంతమంది అక్రమ కొనుగోలుదారులు క్రయవిక్రయాల జరిపారని ప్రభుత్వ భూమి అన్యాయకంతం కావడంతో ఆ బంజర భూమిలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని క్రమక్రమంగా ఇప్పటికే 14 గృహాలు పూర్తిగా 15 మంది పునాదులు వేసుకున్నారని. మిగిలిన 8 మంది గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. అయితే కొంతకాలం క్రితం అక్రమ కొనుగోలుదారులకు సర్వే నెంబర్ 455-2 లెటర్ లో 1.15 సెంట్ల కు తాసిల్దార్ వన్ బి పాసుబుక్కులు మంజూరు చేశారని. వెంటనే వాటిని తొలగించి. పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలన్నారు 2018 నుండి ఈ భూమి కోర్టులో యజ్యం జరుగుతున్నప్పటికీ ఇప్పటి తాసిల్దార్ పాసు పుస్తకాలు ఇవ్వడం ఎంతవరకు సమన్యమన్నారు. తాసిల్దార్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్పందించిన అధికారులు పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి,గుల్జార్,వెంకటేశప్ప, అనితమ్మ పాల్గొన్నారు.

రైతులకు ఇన్సెంటివ్ ఇప్పించేలా చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - అగళి : గత మూడు సంవత్సరాలుగా పట్టురైతులకు ప్రభుత్వం అందించే పట్టు రాయితీ (ఇన్సెంటివ్) అందలే దని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇన్సెంటివ్ వచ్చేలా చూడాలని పట్టు రైతులు సబ్ కలెక్టర్ కార్తీక్ ను కలిసి వినతిపత్రం అందించారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయం లో డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమానికి సబ్ కలెక్టర్ కార్తీక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు సమస్యల పైన సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందించారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ కార్తీక్ ప్రజలు ఇచ్చిన సమస్యల పైన ఆయా శాఖల అధికారులనువెంటనే పిలిపించి ఈ సమస్యలన్నిటిని పరిష్కరించాలని ఆదేశాలు

జారీ చేశారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు పెన్షన్ సమస్యలు రేషన్ కార్డ్ సమస్యలు కలర్ గ్రానైట్ క్వారీ నుంచి పంచాయతీ కి రావాల్సిన నిధులు వచ్చేలా చూడాలని హుల్లేకేరా దేవరాహల్లి సర్పంచ్ రామక్రిష్ణప్ప సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.గత సంవత్సరం కురిసిన భారీ వర్షానికి తెగిపోయిన ఇరిగేపల్లి కల్వర్టు నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు సబ్ కలెక్టర్ కు వివరించారు. ముతేపల్లి గ్రామానికి చెందిన కాళ్ళు చేతులు చొచ్చుకొని పోయి మంచానికే పరిమితమైన క్రిష్ణప్ప కు పెన్షన్ అందించాలని స్పందన లో విన్నవించుకొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఈ స్పందన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేసామికి కూడా సమస్యలను విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సబ్ కలెక్టర్ కార్తిక్ తో మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అన్ని సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. డివిజన్ స్థాయి అధికారులు, స్థానిక తహసీల్దార్ జమానుల్లా ఖాన్, ఆర్ ఐ గురన్న, ట్రాన్స్ కో డి ఇ భూపతి, ఎడి సుబ్రహ్మణ్యం ప్రసాద్, ఎఇ శ్రీనివాస్ బాబు, హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష, వీఆర్వోలు దొడ్డే గౌడ్, వరలక్ష్మమ్మ, కుమారి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతుకి ఇంత అవమానమా..?

విశాలాంధ్ర-చిలమత్తూరు:మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో కి రైతు సమస్య పైన వస్తే తహసిల్దార్ కనీస గౌరవ ఇవ్వకుండా నేలపై కూర్చోబెట్టడం తో రైతుకి ఎంత అవమానం జరిగిందని. ప్రజా సంఘాలు గజమెత్తాయి సమస్య పైన వచ్చి గంటల తరబడి వేచి చూసి ఆ రైతు అలసిపోయి నేల మీద కూర్చోవడం చాలా బాధాకరంగా ఉందని కమ్యూనిస్టు పార్టీలు ఆందోళన చేపడుతున్నారు. మండల తహసిల్దార్ రైతుల విషయంలో నిర్లక్ష్యంగా వైకరిస్తున్నారని రైతుల వాపోతున్నారు. గ్రామాల నుంచి వచ్చి సమస్య పరిష్కరించుకోవాలని, రైతు ఎదురుచూస్తుంటే అధికారులు మాత్రం కనీస గౌరవం కూడా ఇవ్వకుండా నేలపై కూర్చోబెట్టడం ఎంతవరకు సమంజసం ఉన్నారు.

ట్రస్టు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీకృష్ణ చైతన్య భక్త భజన మండలి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆర్డీవో తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవోకు ఘనంగా స్వాగతం పలుకు ప్రత్యేక పూజలను ఆలయ కమిటీ చేయించారు. అనంతరం ఆర్డిఓ ను ఆలయ కమిటీ వారు ఘనంగా సత్కరించారు. తదుపరి ట్రస్టు తరపున పేద ప్రజలకు సేవలు చేసేందుకు ఏర్పాటు చేసిన అంబులెన్సును వారు ప్రారంభించారు.ట్రస్టు సభ్యులు నాగరాజు, చలపతి, సత్యమూర్తి, దూలప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల విద్యాశాఖ అధికారిగా సోమవారం చంద్రశేఖర్ బాధ్యతలను ఎంఈఓ కార్యాలయం నందు స్వీకరించారు. చంద్రశేఖర్ ఇంచార్జ్ ఎంఈఓగా ఉన్న గంగప్ప ద్వారా బాధ్యతలు తీసుకున్నారు. చంద్రశేఖర్ గతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి జూన్ నెలలో జరిగిన సాధారణ బదిలీలలు ఉరవకొండకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు చేపట్టిన అనంతరం పెనుకొండలో మండల విద్యాశాఖ అధికారిగా ప్రభుత్వము పదోన్నతి కల్పించడంతో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఆయనను ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బాధ్యతలు స్వీకరణ అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 సుధాకర్, ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, వెంకట శ్రీనివాసులు, రాజ వర్ధన్ రెడ్డి, మండల విద్యా కార్యాలయ సిబ్బంది పాల్గొని తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

దాతల ద్వారా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - ధర్మవరం : దాతల సహాయ సహకారాలతో మరిన్ని

సేవా కార్యక్రమాలను చేపడతామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు. కలవల మురళీధర్, కోశాధికారి ఓ వి ప్రసాదు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు వాసవి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు ఓలేటి నారాయణస్వామి జ్ఞాపకార్థం వారి కుమారులు ఓవి. ప్రసాద్ లు వ్యవహరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రోగులకు వివిధ రూపాలలో సేవా కార్యక్రమాలు చేయడం అనేది దైవ సేవతో సమానమని తెలిపారు. వారంలో ఒకరోజు ఇటువంటి అన్నదాన కార్యక్రమాన్ని దాతల ద్వారా చేపడుతామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నజీర్ తోపాటు వైద్యులు, వాసవి నారాయణ సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ,కేటి సి.రమేష్, నాగరాజు, కృష్ణమూర్తి, అన్న లక్ష్మీనారాయణ, శ్రీరాం ప్రసాద్, శ్రీధర్, కర్ణాటక ముకుంద,జయంతి, శ్రీరాములు, కృష్ణం రమేష్ పాల్గొన్నారు.

ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - చిలుమత్తూరు : మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎంఈఓగా వి. పద్మ ప్రియా బాధ్యతలు స్వీకరించారు. ఆమె పెనుగొండ ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా విధుల నిర్వహిస్తుండేది. అయితే ఉన్నత అధికారులు చిలమత్తూరు ఎంఈఓగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లవేళలా విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటానని ఎంఈఓ తెలిపారు.

నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర - ఓబుళదేవరచెరువు : ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండల ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి గణేష్ చీనితోటను నరికి, వ్యవసాయ పరికరాలు ధ్వంసం చేసిన ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం, రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగంగాద్రి, నియోజకవర్గ కార్యదర్శులు పిచ్చిలి నరసింహులు, బాబాసాహెబ్ పల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మోపూరి అంజినప్ప, చెంద్రాయుడు పాల్గొన్నారు.

శరవేగంగా ఓటరు నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర - బత్తలపల్లి : మండలంలో ఓటర్ల పరిశీలన, నమోదు కార్యక్రమం వేగంగా జరుగుతోంది. స్థానిక నాయకులు మండల వ్యాప్తంగా పోలింగ్ బూత్ లలో హౌస్ మ్యాపింగ్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం ఇంటింటా తిరిగి చేస్తున్నారు. అలాగే తరిగోపుల చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మండల సదాశివ, మంజునాథ్ లు తదితరులు కలిసి ఓటర్ల జాబితాను బూత్ లలో నమోదు చేశారు. నిష్పక్షపాతంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు వివరించారు. ప్రతి రోజూ ఈ కార్యక్రమం జరుగుతుందని కొత్త ఓటర్లు ఉంటే నమోదు చేసుకోవాలని కోరారు.

వేదింపులు భరించలేక మహిళ ఫిర్యాదు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల పరిధిలోని కోడూరు తోపు సమీపంలోని టెక్స్ పోర్ట్ గార్మెంట్స్లో ,వేధింపులు భరించలేక స్టేషన్ లో మహిళ ఫిర్యాదు సంఘటన చోటుచేసుకుంది. నిత్యం పని ఒత్తిడి, ఎదురు తిరిగితే చేయి చేసుకోవడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, అధికార దర్పంతో పేట్రేగిపోతున్న గార్మెంట్స్ హెచ్ఆర్ టీం లో ఓ ఉద్యోగిపై ఫిర్యాదు చేసింది. ఓ మహిళా కార్మికురాలు, మహిళ అన్న గౌరవం లేకుండా అగౌరవంగా మాట్లాడితే ఎదురు తిరిగిన పాపానికి తనపై చెయ్యి చేసుకొని దాడి చేసినట్టు ఫిర్యాదులో సదరు మహిళ పేర్కొంది. సమయం అయ్యిపోయినా మొబైల్ ఫోన్ ఇవ్వకుండా వేదించేవారని, ఎలాంటి పరిస్థితుల్లో అయినా కార్మికుల కష్టాలు హెచార్ టీం గుర్తించదని సదరు మహిళ ఆవేదన వ్యక్తం చేసింది..ఎవరు వారి మాటలు వింటారో వారికేమో అనుకూలంగా ఉంటూ, వారు కోరినట్టు సహకరించని మహిళలంటే మాత్రం చిన్న చూపుగా చూస్తూ పని ఒత్తిడి తెస్తారని వాపోయింది. భర్తలు లేని వారి పట్ల

అగౌరవంగా ఉంటారని ఆమె అవేదన వ్యక్తం చేసింది...తనపై చేయి చేసుకున్న కల్యాణ్ అనే ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని తాను స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు విచారణ జరిపి భాదితురాలికి న్యాయం చేస్తామని పోలీసులు తెలిపారు. కాగా గార్మెంట్స్లో హెచ్ఐరహెడ్ మరుస్వామి. ఓ సూపర్వైజర్ లు మహిళల పట్ల దురుసుగా ఉంటారని వినికిడి వినిపిస్తోంది. పోలీసు ఉన్నతాదికారులు.. కార్మికశాఖ సదరు గార్మెంట్స్లో ఏమి జరుగుతోందో విచారణ జరపాలని ప్రజలు, కార్మికులు కోరుతున్నారు.

స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులో స్మశాన వాటికకు స్థలము లేక చెరువులో పూడుస్తున్నారని, ఇప్పుడు అందులో నీరు ఉండడం వలన పూడ్చడాన్ని కూడా స్థలము లేదని, కావున తక్షణమే అందుకు స్థలాన్ని కేటాయించాలని మానవ హక్కుల సంఘం నాయకులు పాపన్న, మండల కార్యదర్శి నాగరాజు, వెంకట రాముడు, భాస్కర తాహసిల్దార్ రామాంజనేయ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో స్థలాన్ని కేటాయించాలని తాహసిల్దారులకు అర్జీలు కూడా ఇచ్చామని వారు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు మీరు స్థలాన్ని కేటాయిస్తే గ్రామంలోనే కమ్మ పాలెం, వడ్డెర కాలనీ, బీసీ కాలనీ, కొండ కింద కాలనీ, ఈ వీధుల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జగనన్న కాలనీలలో సర్వేనెంబర్ 384,392,483ఈ కాలనీలో సుమారు

750 మందికి పైగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అయితే ఈ లేఔట్ లో పాఠశాలలకు, దేవాలయాలకు, మసీదుకు స్థలాన్ని కేటాయించలేదన్నారు. ఇప్పుడు ఈ కాలనీలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటిని గుర్తించి తక్షణమే వీటికి స్థలాలు కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లం నజీర్, విశ్వ సాయి, పాపమ్మ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండల కేంద్రంలో ఉన్న తలుపుల-2

సచివాలయాల లో జరుగు సురక్ష కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజుల నుండి నియమిత తేదీలలో ఆయా సచివాలయ పరిధిలో నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మండల రెవెన్యూ అధికారి మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు మేలు చేసే విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఫీ నాయక్, పంచాయతీ సర్పంచ్ శ్రీలత, తాహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో, మాజీ సర్పంచ్లు గిరిధర్ రెడ్డి, ఫయాజ్ అహ్మద్, నరసింహారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు టోపీ రమణ, గ్రామ కో కన్వీనర్ చింతమనేని గోపాల్ రెడ్డి , దివాన్ వలి, సుదర్శన్ రెడ్డి, ఎర్రమరెడ్డి, మురళి రెడ్డి తదితరులు కార్యకర్తలు, వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - అగళి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండలపరిధిలోని నరసంబాది గ్రామ సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ ఎన్నికల మేనిపెస్టో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే 99 శాతం అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎలాంటి రుసుము లేకుండా ఆదాయ కుల జనన మరణ తదితర 11 రకాల సర్టిఫికెట్లనులబ్ధిదారులకు ఉచితంగా అందించడం జరుగుతు ఒదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ గాయత్రి హేమంతరాజు, మండల కన్వీనర్ మహీంద్రా, కో ఆప్షన్ సభ్యులు నాసిర్ షాబ్, సర్పంచ్ లు కృష్ణప్ప, బసవరాజు, జె సి ఎస్ కన్వీనర్ శివన్న, ఎంపీటీసి మంజుల సతీష్, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయి నగర్ పుట్టపర్తి రోడ్డులో గల షిరిడి సాయిబాబా దేవాలయంలో సోమవారము రజతోత్సవ గురుపూర్ణిమ వేడుకలు (25 సంవత్సరాలు) అత్యంత వైభవంగా షిరిడి సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు.అనంతరం పాద దర్శనం తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడంతో దాదాపు 20వేల మంది భక్తాదులు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మంగళవారంతో ముగుస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రముఖ పట్టణ వ్యాపారవేత్త సిద్ధి రాజేష్ సిల్క్స్- రాజేష్ చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తదుపరి హాకీ శ్రీ సత్యసాయి జిల్లా వారు 50వేల రూపాయలను అన్నదాన కొరకు విరాళంగా అందజేశారు. ఆలయం భక్తాధులతో కిటకిటలాడింది, బాబాను దర్శించుకోవడానికి క్యూ వరుసలో భక్తాదులు వెళ్లారు. పట్టణ పోలీసులు కూడా తగిన బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. బాబా గుడి వాలంటీర్స్, గీతా ఫౌండేషన్ వారు, హాకీ క్రీడాకారులు,వాలంటీర్లుగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్య ప్రకాష్, కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి హేమంత్ కుమార్ తో పాటు సభ్యులు టి సి. నారాయణరెడ్డి, సూర్యనారాయణ, రామలింగయ్య, జీసీ నాయుడు, కె. వీరనారాయణ, మంజు, లీలా, శోభ, భక్తాదులు వేలాదిమంది పాల్గొన్నారు.

ధర్మవరం: సమాజ సుభిక్షమే గరుడ సేవ యొక్క లక్ష్యం మనీ, పౌర్ణమి గరుడ సేవలో దాతల సహాయ సహకారంలోనే జరుగుతోందని, ఇటువంటి కార్యక్రమాలు సమాజ శ్రేయస్సు కొరకే నిర్వహించడం జరుగు తోందని

ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో జరిగే విధంగా సాంప్రదాయ పద్ధతిలో ధర్మవరం పట్టణంలో కూడా పౌర్ణమి గరుడ సేవను సాంప్రదాయ పద్ధతిలో, అర్చకులు కోనేరా చార్యులు, చక్రధర్ మకరంద బాబు, భాను ప్రకాష్ తోపాటు భక్తాదుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం గరుడ సేవ దాత లైన సువర్ణ రాణి, కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, కోటి రూపా దేవి, కోటి శ్రీవత్స, చిరంజీవి కోటి అచ్యుతరాం, లక్ష్మీ, తోమంద్ర సిద్ధేష్, తొమ్మంద్రా సాయి శివతేజ వారి కుటుంబ సభ్యులను చైర్మన్ ఘనంగా సత్కరించారు. అనంతరం దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నమయ్య సేవా మండలి ద్వారా పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం చేసిన అన్నమయ్య సంకీర్తనలు భజనలు దీంతోపాటు గోదా రంగనాథ మహిళా మండలి వారు నిర్వహించిన కోలాటం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది.ఉపాధ్యక్షులు కుండా చౌడయ్య, ఆలయ పాలక సభ్యులు తోపాటు పోరాల్ల పుల్లయ్య, పోరాల్ల పద్మావతి, వారి శిష్య బృందం,భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యలో నూతన సంస్కరణలకు శ్రీకారం

విశాలాంధ్ర-బుక్కపట్నం:ప్రభుత్వం విద్య పాఠశాలలో నూతన సంస్కరణలకు

ప్రభుత్వము శ్రీకారం చుట్టి పలు విప్లవత్మకమైన మార్పులు వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు జగనన్న అమ్మఒడి,ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం సీఎం అమ్మ ఒడి కార్యక్రమాన్ని ప్రారంభించి నేరుగా తల్లుల ఖాతాలోకి నగదు జమ చేస్తున్నాడని తెలిపారు. అనంతరం దాదాపు 208 కోట్ల మెగా చెక్కును విడుదల చేసి, ఆణిముత్యాలు ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ,బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రి అడ్వైజర్ చైర్మన్ రమణారెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి రాజు, జడ్పిటిసి శ్రీలత,తాహసిల్దార్ కరుణాకర పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

ధ్యేయమని వైయస్సార్సీపి రాష్ట్ర సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పోతులకుంట మరికుంటపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటా తిరిగి నాయకులను కార్యకర్తలను ప్రజలను పరామర్శించి ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వారికి వివరించారు. ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుతున్నారన్నారు. ఎలాంటి అవినీతికి చోటు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వారి అకౌంట్లో వేస్తున్నారన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో తిరిగి జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలకు మతాలకు కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పథకాలను అందజేస్తున్నమన్నారు. సచివాలయ వ్యవస్థను నెలకొని గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. గ్రామంలో ఇంటింటా తిరిగి వారిని ఆపాయంగా పలకరించారు. మాజీ సర్పంచ్ లోచర్ల రాజారెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సింగల్ విండు మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, వాటర్షెడ్ చైర్మన్ గంగిరెడ్డి, వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, విశ్వనాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కురుబ రమేష్, ఆది అప్ప పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ను వాడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో చిరు, పెద్ద వ్యాపారస్తులు, తోపుడుబండ్ల వారు ప్లాస్టిక్ ని వాడితే కఠిన చర్యలతో పాటు భారీ జరినామ విధిస్తామని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం కాయగూరల మార్కెట్, ఎన్టీఆర్ సర్కిల్ ,ప్రధాన కూడలి వద్ద గల దుకాణాల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సింగల్ ప్లాస్టిక్ వాడుతున్న వాటిని షాపుల,తోపుడుబండ్ల ద్వారా స్వాధీనం చేసుకున్నారు. అందరికీ గట్టి హెచ్చరికలు కూడా చేయడం జరిగింది. ఇకముందు ప్లాస్టిక్ ని వాడితే షాపును సీజ్ చేస్తామని, కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఏ దుకాణంలోనూ తోపుడు బండలోనూ సింగిల్ ప్లాస్టిక్ వాడకం ఉండకుండా గట్టి చర్యలు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషాను వారు ఆదేశించారు. మేస్త్రి ఆంజనేయులు, మున్సిపల్ సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...ఒకరికి తీవ్ర గాయలు

విశాలాంధ్ర-గోరంట్ల: బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారిలోని పాలసముద్రం క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా కాపాడినట్లు హెడ్ కానిస్టేబుల్ రమేష్ నాయక్ తెలిపారు, సోమందేపల్లి మండలం కొనతట్టు పల్లి గ్రామానికి చెందిన హరిజన భావన్న (60) అను వ్యక్తి పాల సముద్రం క్రాస్ వద్ద గల నాసిన్ అకాడమీలో జరుగుతున్న పనుల సందర్భంగా ట్రాక్టర్ ను వదిలాడు, మరియు గుంటూరు వద్ద గల వెంకళ్ళాయపాలెం గ్రామానికి చెందిన చిలక సుధాకర్ (25) అను వ్యక్తి పైప్లైన్ పనులు చేయడానికి వచ్చాడు, అయితే ఇరువురు ద్విచక్ర వాహనంలో వడిగేపల్లి వైపు వెళుతూ...అదుపుతప్పి కింద పడ్డారు, దీంతో హరిజన భావన్న మృతి చెందగా, చిలక సుధాకర్ తీవ్రంగా గాయపడ్డాడు, సుధాకర్ ను 108 వాహనంలో మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.మృతునికి భార్య ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు, అయితే వారి వద్ద 27350 రూపాయలు నగదు సెల్ఫోన్ ఉండడంతో 108 సిబ్బంది పోలీసులకు అప్పగించారు,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గురువు మార్గదర్శకం విద్యార్థులకు మంచి భవిష్యత్తు

విశాలాంధ్ర-ధర్మవరం: గురువు యొక్క మార్గదర్శకములో వెళితే శిష్యులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ పురోహితులు, పట్టణ ప్రముఖ గురువు దత్త స్వామి పేర్కొన్నారు. పట్టణంలోని కాగితాల వీధిలో గల ప్రణవసాయి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో గురుపూజోత్సవం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అనంతరం వారు విద్యార్థులకు పలు మంచి మార్గదర్శకాలను వివరించారు. తదుపరి వారు మాట్లాడుతూ శివ ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్న సామెత ప్రకారం గురువుల యొక్క ఆశీస్సులు వారి యొక్క మార్గదర్శకాలు నేటి విద్యార్థులకు ఎంతో ముఖ్యమని, అవి భవిష్యత్తులో కీలక పాత్ర వహించడం జరుగుతుందన్నారు.

ఎఫ్.ఏ.సి ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నందు ఉన్న పరిటాల శ్రీరా

ములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపల్ గా డా.కే. జయప్ప బాధ్యతులు స్వీకరించారు.ఉన్నత విద్యా కమిషనర్ నుండి నియామక ఉత్తర్వులు అందినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రిన్సిపల్గా పనిచేసిన డాక్టర్ నీలం రమేష్ రెడ్డి ఆకస్మిక మరణంతో ఎఫ్ఎసి ప్రిన్సిపల్గా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రిన్సిపల్ ఆశయాల కోసం సిబ్బంది సహకారంతో కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు దాతల సహకారంతో కళాశాలలో నూతన కోర్సులను ప్రవేశ పెట్టడం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. ఆయనకు కళాశాల సిబ్బంది మరియు లెక్చర్స్ శుభాకాంక్షలు అందజేశారు.

లేపాక్షి హబ్ భూములగా మార్చడం సబబేనా

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: అన్ సెటిల్ మెంట్ లో ఉన్న మా భూము లు లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరిట మార్చడం సభ బేనా అంటూ,సోమవారం తుమ్మలకుంట రైతులు రామకృష్ణారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, హరి, అధ్వర్యంలో ఆందోళన చేశారు.తహసిల్దార్ నాగరాజుకు విషయం తెలిపారు.వారు మాట్లాడుతూ తాతల కాలం నుండి సాగులో ఉండి, ఒరిజినల్ పట్టాలు కలిగి వివాదాల కారణంగా అన్ సెటిల్ మెంట్ లో ఉన్న మా భూములను లేపాక్షి నాలెడ్జ్ హబ్ లోకి మార్చడం దుర్మార్గం, మా భూములను లేపాక్షి నాలెడ్జ్ హబ్ నుండి తొలిగించి రైతుల పేరిట మార్చాలని తహశీల్దారు అఫీసు ముందర నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్పందించిన తహశీల్దారు నాగరాజు వెంటనే అన్ సెటిల్ తొలగించి ఒరిజినల్ ప్రాపర్టీగా మార్చేయడం జరిగింది. ఎవరైనా రైతులు లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుపై ఒరిజినల్ భూములు మారి ఉంటే ఫిర్యాదు చేసి సరి చేసుకోవాలన్నారు.రైతులు వెంకటేష్,నరసింహప్ప,లక్ష్మినారయణ, రమచంద్ర,రమేష్,రమణ,చిన్నప్రవీణ్,శీన రైతులు సూర్య నారాయణ, రాకేష్,ఆదినారాయణరెడ్డి,సురేష్,జయచంద్ర పాల్గొన్నారు.

ఎంఈఓ కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: నేడు ముదిగుబ్బ మండలం ఎం ఈ ఓ -1గా పి ఎం ఎస్ కిరణ్మయి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. కిరణ్మయి అనంతపురం కె ఎస్ ఆర్ బాలికల పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూ, ప్రమోషన్ మీద ఎం ఈ ఓ -1 గా ముదిగుబ్బ మండలానికి రావడం జరిగింది. వీరికి మండల ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు నూతన ఎంఈఓ -1 కి ఉపాధ్యాయులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ-2 రమణప్ప,ఉపాధ్యాయులు ఫక్రుద్దీన్, ఈశ్వరయ్య,అనుపమ, శోభ అరుణ, శ్రీలక్ష్మి, రాజేశ్వరి, అనురాధ, లక్ష్మీబాయి, భారతి, అనిత, నాగలక్ష్మి, రామకృష్ణారెడ్డి, శంకర్, షమ్మీరఫీ, గౌడ్, కుమార్, నర్సింహులు, షబ్బీర్, నాగేంద్ర, కుళ్లాయప్ప, నాగరాజు,గోపాల్, పాల్గొన్నారు.